VISALAANDHRA VIJAYAWADA; PHONE No 376

4 టేబుల్ 6 నయాపైసలు రిజిస్టర్డ్ నెం. A-193

విశాలాంధ్ర

సంపుటి 9] విజయవాడ * 31 మే 1960 * మంగళవారం [సంచిక 63

తిరునాళ్ల సుచర్సంలో నదులపై
పడవల రాకపోకల క్రమబద్ధం
హైదరాబాద్, మే 30
కృష్ణా, గోదావరి, సుబర్ణరేఖ మొదలైన నదులకు అడ్డంగా ఉన్న [illegible] తిరునాళ్ల, సంతల జాబితాలను తయారు చేయవలసిందిగా అన్ని జిల్లాల పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ తీర్థాలు, తిరునాళ్ల సందర్భాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పోలీసు క్రమబద్ధంచేసి, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించినట్లు రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ ఎస్. వరదారెడ్డి గారు నేడు ఇక్కడ తెలియజేశారు. [వి. వి]

ధారత్ ట్యుటోరియల్ కాలేజి
ESTD 1957.
[illegible], విజయవాడ-2
ప్రారంభం 4 6 60.
P. U. C MATRIC S. S. L. C.
2, 3 Degree Courses.
చిన్న తరగతుల వారిపై ప్రత్యేక శ్రద్ధ. హాస్టలు వసతి సంపూర్ణ ఆరోగ్యకరమైన వాతావరణం. ప్రారంభము 25 వ తేదీన కనకదుర్గమ్మ గుడి ఎదుట

'గూఢచారివిమానాలు బయల్దేరినస్థావరాలపైదెబ్బతీయండి'

సోవియట్ రాకెట్ బలగాలకు రక్షణ మంత్రి మార్షల్ మాలినోవస్కీ ఉత్తరువు

టర్కీ రాజకీయాలు:

స్వేచ్ఛా ఎన్నికలు జరుపుతానని గుర్సెల్

సైనికకూటాలకు కట్టుబడివుంటామని అన్నందుకు సామ్రాజ్యవాదవర్గాల సంబరం

ఏంకా, మే 29

దేశంలో నిష్పాక్షికమైన స్వేచ్ఛా ఎన్నికలు జరుపుతానని, ఎన్నికల్లో గెలుపొందిన పార్టీకి ప్రభుత్వాధికారాన్ని అప్పగిస్తానని టర్కీ నూతన ప్రధాని, రక్షణ మంత్రి మేజర్ జనరల్ సెమాల్‌గుర్సెల్ నేడిక్కడ రేడియో ద్వారా ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చారు.

గుర్సెల్ ఇంకా అన్నారు: ప్రభుత్వ పరిపాలిని అంతా సైన్యం చేతిలోకి తీసుకోవడం తమకు స్వేచ్ఛా ఎన్నికలు జరుపుతామన్న హామీకి విరుద్ధమని ఎన్నికల్లో గెలుపొందిన పార్టీ ప్రభుత్వాధికారాన్ని అప్పగించకపోవడం ఆ పార్టీకి ప్రభుత్వాధికారాన్ని అప్పగిస్తాం.

"మేము తీసుకున్న చర్యలు ఎవరికీ కష్టనష్టాలు కలిగించడానికి ఉద్దేశించబడ్డవి కావు. ఏ ఒక్కరిపైనా మేము దురాక్రమణ [illegible] అలంకరించడం ఇటువంటి [illegible] అరికట్టడానికి [illegible]

"మేము మొన్నటి రాజ్యాంగాన్ని కట్టుబడి వుంటాం. ప్రతి పౌరునికీ చట్టం రక్షణ కల్పిస్తాం. దేశ ప్రజలందరూ ఒక జాతి చిత్తశుద్ధితో.

"టర్కీ ప్రజల పరస్పరఅవగాహన, స్నేహ భావాన్ని ప్రదర్శించు [illegible]

"జాతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వాధికారాన్ని హస్తగతం. దేశంలోని నేటికి యూనివర్సిటీలు మూతపడ్డాయి. మా కార్యక్రమాన్ని పెద్దకేర్చడానికి మా కంటే సంతోషించేవాళ్లు మరెవరూ లేరు. మా చర్యకు మేము గర్విస్తున్నాం.

మేము తీసుకున్న చర్యలకు టర్కీ ప్రజలు సానుభూతి, అవగాహనలు కనపర్చిందుకు వారెంతో ఆనందంగా వుంది.

"మన ప్రజాస్వామ్యం ఎటువంటి సంక్షోభంలో పడిందో మీ అందరికీ తెలుసు. మన ఆంతరంగిక శత్రువులనికి ధ్వంసం చెయ్యడానికి ఎత్తులు పన్నడం మొదలు పెట్టారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేసినా మన దేశం అరాచకంలో పడిపోయేది. మరొకపక్క నుండి దేశాన్ని కమ్యూనిస్టు ప్రభావంలోకి తీసుకుపోవడానికి కుట్రలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిలో మేము సాయుధదళాలు పరిస్థితిని తమ చేతుల్లోకి తీసుకున్నారు. ప్రస్తుతం మామూలు పరిస్థితులు తిరిగివచ్చాయని నేను చెప్పగలను.

విదేశాంగ విధానం

"ఏ దేశమ ప్రాణాలకు కట్టుబడి వుండదమే మా లక్ష్యం. మా పరమ మిత్రులను గౌరవిస్తాం. ఈ విషయంలో ఎవరి మరో మాటకు తావిచ్చే పరిస్థితి లేదు. టర్కీ రిపబ్లిక్ నిర్మాతయైన అటాతుర్క్ ప్రవచించిన దేశశాంతి, ప్రపంచశాంతియే మా కు ముఖ్యోద్దేశ్యాలు. మేము కుదుర్చుకున్న ఒప్పందాలు, ఒడంబడికలూ ఇకముందు కూడా వుంటాయి. ఇందులో మార్పు లేదు. టర్కీ ఉత్తర అట్లాంటిక్ సైనికకూటమిలోనూ, మధ్యప్రాంతి (సెంట్రల్) సైనిక కూటమిలోనూ భాగస్వామిని. ఇకముందుకూడా ఈ పరిస్థితినే కొనసాగిస్తాం.

ప్రజలంతా ప్రశాంతంగా మెలగుతూ, మూకుమ్మడి వ్యాపకాలను కొనసాగించుకోవచ్చు" అని గుర్సెల్ అన్నారు.

సైప్రస్ సమస్య

"సైప్రస్‌లోని టర్కీ జాతీయుల సంక్షేమాభివృద్ధికి టర్కీ ప్రభుత్వం ఎన్ని త్యాగాలకైనా సిద్ధమే"నని గుర్సెల్ అన్నారు

ప్రస్తుతం అంకారాలో అమలులో వున్న కర్ఫ్యూ మరికొంత కాలంపాటు వుంటుంది.

బ్రిటన్‌కు లేఖ

లండన్, మే 29

టర్కీ మాతృ ప్రభుత్వాన్ని గుర్తించరలసిందిగా కోరుతూ టర్కీ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ పంపినది.

ఈ లేఖను బ్రిటిష్ ప్రభుత్వం పరిశీలిస్తుందని విదేశాంగశాఖ అధికారి ఒకరు తెలిపారు.

టర్కీ ప్రభుత్వాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తిస్తుందనే యిక్కడ భావించబడుతోంది.

పాకిస్తాన్ గుర్తింపు

పాకిస్తాన్ ప్రభుత్వం నూతన టర్కీ ప్రభుత్వాన్ని గుర్తించింది

టర్కీ ప్రభుత్వం పాత విదేశాంగ విధానాన్ని కొనసాగిస్తుందని తెలుసుకొని చాలా సంతోషించామని కాకాల్‌లిక విదేశాంగమంత్రి భుట్టో అన్నారు.

నూతన ప్రభుత్వ ప్రథమ సమావేశం

అంకారా, మే 29

టర్కీ నూతన (సైనిక) ప్రభుత్వం నేడిక్కడ మొదటిసారిగా సమావేశమైంది. సమావేశానికి ప్రధాని గుర్సెల్ అధ్యక్షత వహించారు.

మంత్రివర్గ సమావేశానంతరం గుర్సెల్ తన సైనిక సిబ్బందితో మాజీ ప్రధాని కార్యాలయంలో సమావేశమైనారు. ఇద్దరూ జానిసరీ అధికారులు తుపాకుల్లో కార్యాలయం బయట పహారా యిస్తూ నిలబడ్డారు.

ప్రజలు ప్రదర్శనలు జరుపరాదని అంకారా సైనికాధికారి నేడొక ప్రకటనలో హెచ్చరించి వేశారు. రాజధానీ నగరం నడిబొడ్డునుండి కొత్తగా వెళ్లే పెద్ద బజారు (అటాతుర్క్ బజారని పేరు) వీధి నేడు ప్రయివేట్ కార్లు రాకపోకలకు బంద్ చేశారు.

అంతమంది డెమాక్రటిక్ పార్టీ నాయకులను విడుదల చేసినట్లు యిక్కడి రేడియో ప్రకటించింది.

మాజీ ప్రధానులు అధ్యక్షులు రఫీక్ కొరుతుర్క్ యింకా చిక్కటానే వుండి ప్రజలు గుసగుసలాడారు

అంకారా యూనివర్సిటీ భరణంపై బహిష్కృతమైన రెండు ప్రొఫెసర్ అటాతుర్క్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ చిత్రపటం భరణం క్రింద అంతిస్తు నుండి ఆఖరి ఆరవ అంతస్తు చివరివరకు నిడివిలో వుంది.

బందీలుగా విడిచిపెట్టబడిన వారిలో అంకారాకి చేరుకున్నారు. సుప్రసిద్ధ సింఫొనీ లేఖకుడు ఎ భాషలోనైనా సరే మీరు పత్రికలకు రిపోర్టులు పంపుతూనే వుండవచ్చునని అధికారులు వారికి చెప్పారు.

మెండెరెస్ పరిస్థితి

మెండెరెస్ బహుశా ఎన్నికలయే తిరుగుబాటు కట్టడిలోనే ఉంటాడని ప్రధాని గుర్సెల్ మరియొక ప్రకటనలో స్పష్టంగా చెప్పారు. రాజధాని నగరం ఎవరు, దేశం ఎవరు అన్నదానిపై ప్రజలలో స్పష్టమైన అవగాహన కలిగించడానికి ఈ ప్రకటన అవసరమని ఆయన అన్నారు.

ఇస్తాంబుల్ విమానాశ్రయంలో చెదురు ముదురు రాజు ద్రోహం కాకుండా ఆగాము "మన టర్కీ మిత్రులు" అని సైనికాధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

పశ్చిమదేశాల సంబరం ప్రధాని గుర్సెల్ ప్రకటనకు

లండన్, మే 29

ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి చరిత్రాంతి (సెంట్రల్) కూటమి లలో టర్కీ యిక ముందుగా సభ్యరాజ్యంగానే వుండ దలచిందని టర్కీ నూతన ప్రధాని గుర్సెల్ చేసిన ప్రకటనకు పశ్చిమ రాజధానుల్లో సామ్రాజ్యవాదవర్గాలు హర్షం వెలిబుచ్చుతున్నాయి.

మెండెరెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడంతోనూ, దేశంలో అంతర్యుద్ధి ప్రమాదం కల్పించడంతోనూ, పశ్చిమదేశాల కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటనకు కష్టం లేకుండాపోయిందని వాషింగ్టన్ అధికారులు సంబరపడుతున్నారని రాయిటర్ భోగట్టా.

మెండెరెస్ ప్రభుత్వ విధానాలు టర్కీ ప్రజలలోనేగాక టర్కీ 'మిత్రు'లలో సహకారం కలవకపోవడం అని ప్రస్తావిస్తూ జనరల్ గుర్సెల్ తమ అధికారులకు తెలియజేశారని ఈ అధికారులు అన్నారు.

వాషింగ్టన్ "డైలీ న్యూస్" యిలా వ్యాఖ్యానించింది: "టర్కీలో మాజీ ప్రభుత్వం పీఠం కదిలినందున ఎత్తుపల్లాల వ్యతిరేకులైన అతివాదుల ప్రమాదంలేదని, మాస్కోపట్ల బొంగురుబాటు వైఖరి కనపర్చే వారి ప్రమాదంకాని లేదు. ఒకవేళ అటువంటిదేదైనా జరిగితే, అది రష్యన్ల ప్రభావమేనని టర్కీ ప్రజలు అపహ్నించుకుంటారు."

బాన్‌లోని పశ్చిమ రాజ్యాల దౌత్యవర్గాలలో టర్కీ సైనిక తిరుగుబాటు ఏమాత్రం విస్మయం కలిగించలేదని వార్తలు తెలుపుతున్నాయి

పాకిస్తాన్ పత్రిక "డాన్" యిలా వ్యాఖ్యానించింది.

"పాకిస్తాన్‌ను ఆయూబ్‌ఖాన్ ఎలా రక్షించారో, జనరల్ గుర్సెల్ టర్కీని అలా రక్షించారు"

ఇది బెదరింపుకాదు; హెచ్చరికేనని ప్రకటన

మాస్కో, మే 30

సోవియట్ ఆకాశ సరిహద్దులను ఉల్లంఘించి, లోపలికి చొరబడిన విమానాలు ఏ స్థావరాలనుండి బయలు దేరుతాయో ఆ స్థావరాలను సర్వనాశనం చేయాలని రష్యా రాకెట్ బలగాల సర్వసైన్యాధ్యక్షునికి ఆదేశాలిచ్చినట్లు సోవియట్ రక్షణమంత్రి మార్షల్ మాలినోవస్కీ నేడిక్కడ వెల్లడించారు.

సోవియట్ దేశం మీదికి వచ్చే ఏ ఉపద్రవమైనా, ఏ ఆయుధమైనా సప్తసముద్రాల్లో ఎక్కడ దాక్కున్నప్పటికీ తిరిగి దెబ్బతీయడానికి అవసరమైన సర్వసాధన సంపత్తి సోవియట్ సైన్యానికున్నదని మార్షల్ మాలినోవస్కీ చెప్పారు.

క్రెమ్లిన్ భవనంలో జరిగిన కార్మిక సోవియట్ సభలో ప్రసంగిస్తూ మార్షల్ మాలినోవస్కీ సైనిక మంత్రి హోదాలో ఈ అధికార ప్రకటన చేశారు.

సోవియట్ సైన్యం చేతుల్లోవున్న విమానం విధ్వంసక రాకెట్లు 60 కేజీల అణుబాంబులను సైతం ఎగిరే విమానాల సైతం కూల్చివేయగలవని చెప్పారు. (అమెరికా గూఢచారి పనులకోసం ఇటీవల రష్యాపైకి పంపిన యూ - 2 విమానం ఎగురగల ఎత్తు సుమారు ఇంతేనన్న విషయం పాఠకులకు విదితమే) సోవియట్ రాకెట్లకు అందకుండా ఎగిరిపోగల విమానాలేవీ లేవని కూడా చెప్పారు.

మార్షల్ మాలినోవస్కీ యింకా యిలా అన్నారు:

"నేను మా రాకెట్ బలగాలకు యిచ్చిన ఈ ఉత్తర్వు పరిశీలించారు. హెచ్చరికయే ఇది గుర్తించాలి.

మా భూభాగాన్ని అతిక్రమించి వచ్చే విదేశీ విమానాలు ఏ ఆయుధాలను వెంట తీసుకొస్తాయో మాకు తెలియదు కాబట్టి, ఈ ఉత్తర్వు వ్యాపకమైనదనే భావిస్తున్నాం. అటువంటి విమానాలు హైడ్రోజన్ బాంబులను కూడా వెంటనే తీసుకొని రావచ్చు

సోవియట్ రాకెట్లు బలగాల సర్వసైన్యాధిపతిగా మార్షల్ మిత్రోఫాన్ నాడిక్ నియమించబడ్డ విషయం పాఠకులకు విదితమే.

భూకంప బాధితులకు భారతదేశ సహాయం

న్యూఢిల్లీ, మే 28

భారతదేశంలో తయారుచేయబడ్డ 70 రకాల యంత్రాలను భారతదేశ ఆఫ్రికా కమిటీ తిరుపున శ్రీయుతులు దినేష్‌సింగ్ (యం. పి), కేసులయాన బాబూ హెచ్. రాంలో రాయబారి శ్రీ మొరాకోకు పంపుతున్నారు.

అమ్మకపు చెక్కులపై సంతకాలు చేసిన తరువాత ఈ విషయాన్ని ప్రకటించారు.

పశ్చిమదేశాల సంబరం ప్రధాని గుర్సెల్ ప్రకటనకు

(పై వార్త చూడండి)

ఇది బెదరింపుకాదు; హెచ్చరికేనని ప్రకటన

(పై వార్త చూడండి)

ఉస్మానియా యూనివర్సిటి పరీక్షా ఫలితాలు

[3 వ పేజీలో]

ఆంధ్ర మెడికల్ కౌన్సిల్‌కు శ్రీజగన్నాథ రెడ్డిగారి ఎన్నిక

వాల్తేరు, మే 28

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ నియోజకవర్గంనుండి ఆంధ్ర మెడికల్ కౌన్సిలుకు గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ జగన్నాథరెడ్డి గారు పోటీలేకుండా ఎన్నికైనట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు

వెయ్యితులాల దొంగ బంగారం విదేశీయుని వద్ద పట్టుబడ్డ వైనం

బొంబాయి, మే 30

నేడిక్కడ కాంతిక్రుక్ విమానాశ్రయంలో ఒక లక్ష రూపాయల కిమ్మత్తు గల దొంగ బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు ఈ బంగారాన్ని లోట్ నుండి వీమానంలో వచ్చిన ఒక విదేశీయుడి వద్ద పట్టుకున్నారు.

ఈ బంగారం 10 0 తులాలుంది. ఆవిదేశీయుడు దానిని తన చొక్కా క్రింద ఒక జాకెట్టులాగా వేసి దానిని అధికారులు నిరాకరించారు.

అమ్మకపు చెక్కులపై సంతకాలు చేసిన తరువాత ఈ విషయాన్ని ప్రకటించారు.

'శిఖరాగ్ర సమావేశాన్ని భగ్నంచేయడానికి అమెరికా ముందే సంసిద్ధమైంది'

న్యూయార్క్ టైమ్స్ పత్రిక సైనిక విలేకరి బయటపెట్టిన సమాచారం

న్యూయార్క్, మే 30

శిఖరాగ్ర సమావేశాన్ని భగ్నంచేయడానికి కూడా సన్నద్ధమై, అమెరికా సైనికాధికారులు మే 1వ తేదీన రష్యాపైకి తమ గూఢచారి విమానాన్ని పంపినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక సైనిక సమాచార విలేకరి హాల్డ్విన్ నేడిక్కడ చెప్పినదానిని బట్టి వెల్లడైంది.

"శిఖరాగ్ర సమావేశం ముందుగా జరగనున్నదని తెలిసికూడా రష్యాపైకి యూ - 2 విమానాన్ని పంపాలని నిర్ణయించినట్లూ, అన్ని రాజకీయపరిణామాలకు సంసిద్ధపడే ఈ నిర్ణయం చేసినట్లూ హాల్డ్విన్ చెప్పినట్లు పత్రిక పేర్కొంది. ఇంత ఇలా తెలియజేశాయి.

"యూ 2- విమానాల గూఢచారి పరిశీలనల ఫలితాలు యేర్పరుచుకుని పంపాయి సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ అమెరికా పర్యటించి ఉపసంహరణం కాగుండా వైపెచ్చు కనపరచాలని కూడా వున్నది. ఈ విమానాల ఫోటోలు తీసుకోవచ్చు

"అయితే గూఢచారి విమానం విమానాశ్రయంలో ఎగరడానికి సంసిద్ధంగా ఉన్నప్పటికీ, అంచే తుది క్షణంలో

(మిగతా 3 వ పేజీలో)

మృతవీరుల స్మారకోత్సవం
అమరసగర్ - ఇనుకపల్లి
1—5—60 బుధవారం రాత్రి 8½ గంటలకు
గొప్ప బహిరంగసభ
అధ్యక్షులు: (శ్రీ) మోటూరు హనుమంతరావుగారు
ఉపన్యాసకులు - (శ్రీ) పుచ్చలపల్లి సుందరయ్యగారు
,, చండ్ర రాజేశ్వరరావుగారు
,, మాకినేని బసవపున్నయ్యగారు
,, తరిమెల నాగిరెడ్డిగారు
,, గుంటూరు శేషయ్యగారు
ఉపన్యాసాల అనంతరం హుజూర్ దళం బుర్రకథ ఉంటుంది.
వేలాది ప్రజలు పాల్గొని జయప్రదం చేయగోరుతూ.
—— రేపల్లెతాలూకా కమ్యూనిస్టు కమిటీ.

ఢిల్లీకి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆకస్మిక పయనం

శ్రీ సుబ్బారెడ్డి సమస్యపై తుది చర్చల నిమిత్తం

హైదరాబాద్, మే 30

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, నేడు ఆకస్మికంగా ఢిల్లీ ప్రయాణమై వెళ్ళారు. కేంద్ర హోమ్ మంత్రి శ్రీ జి.బి.పంతులు ప్రత్యేక విమానంపై మైసూరునుండి ఢిల్లీ వెళ్తూ హైదరాబాద్‌లో దిగినప్పుడు ఆ విమానంలోనే శ్రీ సంజీవయ్య వయసునమై వెళ్ళారు.

నేటి పాత్రికేయ సమావేశంలో జరుగుతున్న కేంద్ర క్యాబినెట్ సబ్ కమిటీ బోర్డు సమావేశానికి హాజరై ఆంధ్రముఖ్యమంత్రి తన అభిప్రాయాలను తెలియజేయడం కోసం తత్వంతకాలంగా శ్రీ సంజీవయ్య బయలుదేరి వెళ్ళారు మంత్రివర్గ సభ్యులతో కూడా ఆయన ప్రయాణం సంగతి ముందుగా తెలియజేయకుండా వెళ్ళవలసి వచ్చిందని తెలిసింది. ఈ ఆకస్మిక ప్రయాణంవలన ఇక్కడ రాజకీయవర్గాల్లో కొత్తగా [illegible] ప్రారంభమయ్యాయి. రాష్ట్రపతి కాంగ్రెసు అధ్యక్షులనీ, శ్రీ అట్లూరి సత్యనారాయణరాజులనీ ఆయన వెంటపెట్టుకోకుండా ఒక్కడే వెళ్ళడం గమనించవలసిన విషయమని ఎరిగినవారు అంటున్నారు.

ఆఖరు నిమిషంలో ఏమైనా రాజీ [illegible]

పరిస్థితి అంతా బాగానే వుందని, త్వరలోనే కార్యాన్ని ఎత్తివేయవచ్చునని చెప్పారు

జయపుతుందా? అన్న విషయం అసలు మాట్లాడవద్దంగా ఉన్నప్పటికీ, దానికి కూడా సానుకూలం లేకపోలేదని వీరు అంటున్నారు. ఎంగుకంటే కేంద్ర హోమ్ మంత్రి బోర్డు ఈ సమస్యను కేవలం రాజ్యాంగ సూత్రాల దృష్ట్యానే కాక, రాజకీయ సరిగాపల, వెలుపల ఇందులవల ఉత్పన్నకుయ్యే దీర్ఘకాల ఫలితాలను కూడా దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తుందని ఆభిజ్ఞవర్గాలవారి భావన.

ఒకవేళ ఏమైనా రాజీ [illegible] అది కూడా మామూలు సమస్యలపై ఆధారపడి వుంటుంది.. (1) శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి బహిరంగంగా తమ పదవికి వెల్లడించినవారి మాటలు యివ్వాలి. తిరిమ్మెల్లో ముఖ్యమంత్రి నిర్ణయానికి పూర్తిగా కట్టుబడి వుంటానని చెప్పాలి. (2) అయితే శ్రీ సుబ్బారెడ్డికి తన పాతికాళలనే తిరిగి యివ్వకుండా, కాని కొద్ది వారాలలో ప్రభుత్వాళాలను పునర్వ్యవస్థీకరిస్తారని అప్పుడు శ్రీ సుబ్బారెడ్డికి స్థానికి పరిపాలన మరో యితర శాఖను అప్పగిస్తానని అనుకుంటున్నారు. (3) పోతే మూడో కర్తవ్యం శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి పదవినుండి దిగి మామూలు మంత్రిగానే పనిచేయవచ్చు అప్పుడు శ్రీ సుబ్బారెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకొని, మొత్తం మంత్రివర్గాన్ని ముఖ్యమంత్రి తిరిగి ఎన్నుకోవచ్చు.

ఏది ఏమైనప్పటికీ, శ్రీ సంజీవయ్య పట్టుదలగా వున్నారని, అవసరమైతే రాజీనామా యిచ్చేస్తానని కూడా చెప్పారని వీరు తెలుస్తోంది

మర్మరా సముద్రతీర దీవికి మెండెరెస్ తరలింపు

ఇస్తాంబుల్, మే 29

మాజీ ప్రధాని మెండెరెస్, అధ్యక్షుడు జేబర్‌లను త్వరలోనే సైనికాధికారాయలు మర్మరా సముద్ర తీర ప్రాంతంలోని ఒక దీవికి తరలించనున్నట్లు అధికవర్గాలద్వారా తెలియవచ్చింది

ప్రస్తుతం అంకారాలోని సైనిక అకాడమీలో నిర్బంధిగృహంలో వున్న మెండెరెస్, జేబర్‌లు మొకట ఇస్తాంబుల్‌కు వెళ్ళారు ఆతర్వాత వారిని యూస్సీ దీవికి తీసుకు వెళ్ళారని తెలుస్తోంది

అంతర్జాతీయసంప్రతింపులలో ఆసియాదేశాలకుప్రాతినిధ్యం

ఉండాలని సోవియట్ మంత్రి గ్రోమికో

విశాఖ, మే 28

శిఖరాగ్ర సమావేశంలో సభా, అంతర్జాతీయ సంప్రతింపు లన్నింటిలోనూ ఆసియా దేశాలకు తగినంత ప్రాతినిధ్యం ఛలించేట్లుగా మాడాలన్నదే సోవియట్ యూనియన్ కోర్కె అని సోవియట్ విదేశాంగమంత్రి అండ్రీ గ్రోమికో నేడిక్కడొక పత్రికాగోష్ఠిలో అన్నారు

ఆసియాలో ఇలా అన్నారు అటు వంటి సంప్రతింపులలో ఆసియాదేశాలు కూడా పాల్గొనడంవల్ల అంతర్జాతీయ కాలీగాకుండా, ఆట్టి సంప్రతింపుల మొత్తం ప్రయోజనాలకు కూడా లాభం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆంధ్ర మెడికల్ కౌన్సిల్‌కు శ్రీజగన్నాథ రెడ్డిగారి ఎన్నిక

(పై వార్త చూడండి)

నారాయణా!
రేపే రామయ్య వస్తూన్నాడు. అతన్ని వెంకయ్య దగ్గరకు పంపుతున్నా. ఇక వెంకయ్య సంగతంతా నువ్వే చూసుకో. ఇదంతా రామయ్యే చేశాడని ప్రపంచమంతా నమ్మేది. ఒకదెబ్బతో రెండు పిట్టలు పోవడమంటే ఇదే! మనం ఒళ్లో మూడు లక్షల లాభం సొమ్ము. నీకు అండా దండా నేనున్నా

ఇక్కడ రంగనాథం...
వేలు పూసిన కథలు మొత్తం గుర్తులో ఒక తప్పకుండా నవ్వుతారు
జగపతి వారి అన్నపూర్ణ లో
చూడండి.

కార్వరినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ షష్ఠి తె 3-8
అస్తమ రా 4-50

విశాలాంధ్ర

మంగళవారం 31-5 1960

ప్రాస్వాదృష్టి

తెలంగాణా ప్రాంతంలో రాజకీయ బాధితుడని జిల్లా కాంగ్రెసుసంఘం దగ్గర నుంచి సర్టిఫికెట్టు సంపాదించుకునే ప్రతి కాంగ్రెసువాడికీ అయిదెకరాల మాగాణీ, ఎడెకరాల మెట్ట కట్టబెట్టడంకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఉత్తర్వు కాంగ్రెసుమయాంలో తాండవమాడుతున్న సంకుచిత పార్టీ తత్వానికి మరొక స్పష్టమైన తార్కాణం.

కాంగ్రెస్ ఉద్యమాల్లోగానీ, వారనుమతించిన వాటిలోగానీ ఎంతోకొంతకాలం – ఒళ్ళుగాని యండి; ఒకరోజు గానీ యండి-జైలుకు వెళ్ళి, ఇవ్వటికీ కాంగ్రెసు సభిమానిస్తున్నట్లు సర్టిఫికెట్టు తెచ్చుకుంటే, అట్టి వారందరినీ ప్రభుత్వం రాజకీయ బాధితులుగా పరిగణిస్తుంది.

వారు బీదవాదలై ఉండాలన్న నియమం లేదు. ఎంత ఆస్తి ఉన్నా, మంత్రిగా ఉండి నెలకు వెయ్యి రూపాయలు పుచ్చుకుంటున్నా – చేతనైతే కాంగ్రెస్ అభ్యర్థుడు సంజీవరెడ్డిగారి లాగానూ, ఎన్నికల్లో మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు గారిలాగానూ – మిగులైన నివేశనస్థలాలు, బొగ్గారంవంటి పాటి దిబ్బలూ పట్టవచ్చు.

అది కాంగ్రెసు సాగించిన పోరాటం కాదుపోతే – బ్రిటిష్ సామ్రాజ్య వాదంతో హోరా హోరీ పోరి కూటికికూడా లేక అష్టకష్టాలూ పడుతున్న అల్లూరి సీతారామరాజు సహచరులు మల్లుదొర మొదలైనవారివలె, నైజాం నవాబు గిరిసీ, బ్రిటిష్ దుష్పరిపాలనసూ ఎదిరించి అనేక బాధలనుభవిస్తున్న దొంగులుసూడా ప్రభుత్వ దృష్టిలో రాజకీయ బాధితులు కాదు.

ఇంతకంటే ప్రాస్వాదృష్టి, ఇంతకంటే పార్టీ పక్షపాతమూ ఇంకొకటి ఉడబోదు.

పాత ఆంధ్రరాష్ట్రంలో అయినవారికీ, కాని వారికీ రాజకీయ బాధితులపేట ప్రభుత్వ భూములను కట్టబెడుతున్న వ్యవహారం తీవ్రమైన సంచలనం చెలరేగింది. కాంగ్రెసు గర్భశిష్యులు సంపాదించుకున్న వారిలోకూడా సామాన్య రాజకీయ బాధితులకు పనికి మాలిన ప్రభూములూ, ఏళ్ళకు ఏళ్ళకు పోయినా మంత్రుల ప్రాపకం ఉన్న వారికి నుఖ్మైన్లాలూ కట్టబెట్టిన ఉదాహరణలు కొల్లలు.

తిరిగి అదేమోసం తెలంగాణాలో ఆపృత్తం కాబోతోంది. ఎవరెంత విమర్శిస్తున్నా లెక్కచేయకుండా ప్రజలందరికీ చూపిన ప్రభుత్వభూములను తమ పార్టీవారికి దక్కులు పన్నుకోటం కోసమే కాంగ్రెసు మంత్రులు ఇట్టి తాఖీదు జారీ చేయటం అక్రమం.

దీన్ని తీవ్రంగా గర్హిస్తున్నాం. ఈ స్వార్థపూరిత చర్యలను ప్రతి ప్రజాస్వామిక వాదీ ఖండించాలని కోరుతున్నాం.

'రైల్వే కార్మికుల వేతనాలు పెరగవు'

జాతీయ సమాఖ్యా సభలో శ్రీ జగజీవన్ రాం ప్రసంగం

మైసూరు, మే 29

రైల్వేలలో పనిచేసేవారి కనీస వేతనాలను వేతన నిర్ణాయకసంఘం సిఫారసు చేసిన మేరకు మించి పెంచే సమస్య లేదని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రాం నేడిక్కడ చెప్పారు. ఇలా నిర్ణయించడానికి దేశ ఆర్థిక వ్యవస్థపై ఇంకేమాత్రం భారంచే స్తోమతు లేక పోవడమే కారణమన్నారు.

నేడిక్కడ ఆరంభమైన భారత రైల్వే కార్మికుల జాతీయ సమాఖ్య సదస్సును ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

రైల్వేలకూ, దానిలో పనిచేసేవారికీ సంబంధించిన వివిధ సమస్యలను గురించి చర్చించడానికి పూనుకున్నందుకు ఈ జాతీయ సమాఖ్యను అభినందిస్తూ ఆయన ఈ చర్చలు పూర్వపక్షంగానూ, ఈ విధమైన చర్చల ద్వారానే రైల్వేపనివారి కష్టనష్టాలు, విశేషాలు తెలుసుకోవాలని శ్రీ జగజీవన్ రాం చెప్పారు.

రైల్వేల బాధ్యతలు పెరుగుతున్నాయని వివరిస్తూ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికా కాలంలో రైల్వేపదకొండు కోట్ల 40 లక్షల టన్నుల సరుకును రవాణా చేయాలనీ, యిది యీ ద్వితీయ ప్రణాళికాంతానికి 16 కోట్ల 20 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనాయనీ, మూడవ ప్రణాళికాంతానికి 23 కోట్ల 50 లక్షల టన్నులకుమించి అవశ్యకమన్నది తనకు తెలుసనీ చెప్పారు. ప్రయాణికులరద్దీ పెరిగిపోవడం, ఇంకా ప్రత్యేకరైళ్ళు నడపాలని రాయడంవల్లకూడ రైల్వేల బాధ్యతలు ఇనుమడిస్తున్నాయనీ, వాటిని నిర్వహించినపుడే దేశ పురోభివృద్ధికి సాహాయ్యపడుతుందనీ చెప్పారు.

కొత్తవేతనాలను గురించి మాట్లాడుతూ శ్రీ జగజీవన్‌రాం ఇలా అన్నారు.

"పాతవేతన నిర్ణయ పనివారికీ, కొత్తవేతన నిర్ణయ పనివారికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. ఇందుకోసం ఏటా పదకొండు కోట్ల రూపాయలు ఖర్చవుతున్నదన్నారు. ఇంకా యీ సమస్యను పరిష్కరించడానికి ఇంకా ఎంతో ధనాన్ని అవసరమవుతుంది. ఇంతకంటే ఎక్కువ ధనాన్ని ఖర్చుపెట్టడం మా తరం కాదని ఆయన అన్నారు.

రైల్వేలకూ, దానిలో పనిచేసేవారికీ సంబంధించిన వివిధ సమస్యలను గురించి చర్చించడానికి పూనుకున్నందుకు ఈ జాతీయ సమాఖ్యను అభినందిస్తూ ఆయన ఈ విధమైన చర్చల ద్వారానే రైల్వేపనివారి కష్టనష్టాలు, విశేషాలు తెలుసుకోవాలని శ్రీ జగజీవన్ రాం చెప్పారు.

రైల్వేల బాధ్యతలు పెరుగుతున్నాయని వివరిస్తూ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికా కాలంలో రైల్వేపదకొండు కోట్ల 40 లక్షల టన్నుల సరుకును రవాణా చేయాలనీ, యిది యీ ద్వితీయ ప్రణాళికాంతానికి 16 కోట్ల 20 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనాయనీ, మూడవ ప్రణాళికాంతానికి 23 కోట్ల 50 లక్షల టన్నులకుమించి అవశ్యకమన్నది తనకు తెలుసనీ చెప్పారు. ప్రయాణికులరద్దీ పెరిగిపోవడం, ఇంకా ప్రత్యేకరైళ్ళు నడపాలని రాయడంవల్లకూడ రైల్వేల బాధ్యతలు ఇనుమడిస్తున్నాయనీ, వాటిని నిర్వహించినపుడే దేశ పురోభివృద్ధికి సాహాయ్యపడుతుందనీ చెప్పారు.

కొత్తవేతనాలను గురించి మాట్లాడుతూ శ్రీ జగజీవన్‌రాం ఇలా అన్నారు.

"పాతవేతన నిర్ణయ పనివారికీ, కొత్తవేతన నిర్ణయ పనివారికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. ఇందుకోసం ఏటా పదకొండు కోట్ల రూపాయలు ఖర్చవుతున్నదన్నారు. ఇంకా యీ సమస్యను పరిష్కరించడానికి ఇంకా ఎంతో ధనాన్ని అవసరమవుతుంది. ఇంతకంటే ఎక్కువ ధనాన్ని ఖర్చుపెట్టడం మా తరం కాదని ఆయన అన్నారు.

రైల్వేలకూ, దానిలో పనిచేసేవారికీ సంబంధించిన వివిధ సమస్యలను గురించి చర్చించడానికి పూనుకున్నందుకు ఈ జాతీయ సమాఖ్యను అభినందిస్తూ ఆయన ఈ విధమైన చర్చల ద్వారానే రైల్వేపనివారి కష్టనష్టాలు, విశేషాలు తెలుసుకోవాలని శ్రీ జగజీవన్ రాం చెప్పారు.

రైల్వేల బాధ్యతలు పెరుగుతున్నాయని వివరిస్తూ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికా కాలంలో రైల్వేపదకొండు కోట్ల 40 లక్షల టన్నుల సరుకును రవాణా చేయాలనీ, యిది యీ ద్వితీయ ప్రణాళికాంతానికి 16 కోట్ల 20 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనాయనీ, మూడవ ప్రణాళికాంతానికి 23 కోట్ల 50 లక్షల టన్నులకుమించి అవశ్యకమన్నది తనకు తెలుసనీ చెప్పారు. ప్రయాణికులరద్దీ పెరిగిపోవడం, ఇంకా ప్రత్యేకరైళ్ళు నడపాలని రాయడంవల్లకూడ రైల్వేల బాధ్యతలు ఇనుమడిస్తున్నాయనీ, వాటిని నిర్వహించినపుడే దేశ పురోభివృద్ధికి సాహాయ్యపడుతుందనీ చెప్పారు.

కొత్తవేతనాలను గురించి మాట్లాడుతూ శ్రీ జగజీవన్ రాం ఇలా అన్నారు.

"పాతవేతన నిర్ణయ పనివారికీ, కొత్తవేతన నిర్ణయ పనివారికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. ఇందుకోసం ఏటా పదకొండు కోట్ల రూపాయలు ఖర్చవుతున్నదన్నారు. ఇంకా యీ సమస్యను పరిష్కరించడానికి ఇంకా ఎంతో ధనాన్ని అవసరమవుతుంది. ఇంతకంటే ఎక్కువ ధనాన్ని ఖర్చుపెట్టడం మా తరం కాదని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ స్వదేశాగమనం

న్యూఢిల్లీ, మే 29

విదేశాలలో తిరుపర్యటన ముగించుకొని ప్రధాని నెహ్రూ నేటి రాత్రి న్యూఢిల్లీకి చేరుకొన్నారు.

ప్రధానిసెంటు వారి కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీకూడా వున్నారు వారికి విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, అధికారులు, పార్లమెంటు సభ్యులు, దౌత్యవర్గాలవారు స్వాగతమిచ్చారు.

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ యిటీలల మాస్కోలో మాట్లాడుతూ, రాబోవు శిఖరాగ్ర సమావేశంలో నెహ్రూ, ఇండోనేసియా అధ్యక్షులకు ప్రాతినిధ్యం వుండాలనికూడా అన్నట్లు ప్రకటించిన విషయం వుల్లేఖించింది.

బందిపోటు దొంగ శ్రీపాలా

రామూనా (మధ్యప్రదేశ్), మే 28

ఒక బందిపోటుదొంగల ముఠానాయకుడైన శ్రీపాలా తన సహచరులతో సహా వినోబా బృందం రామూనా కొచ్చే దారిలోనికనిపించాడు.

సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే ఆదారిని కవుతుండగా 150 గజాల దూరంలోవుండి శ్రీ పాలా రెండుచేతులు జోడించి ఆచార్యునికి నమస్కరించాడు. అతనితో పాటు అతినిష్ట మరికొంతమంది వున్నారు. వారు అతని అనుచరులేనని భావించబడుతున్నది.

శ్రీ పాలా చేళుపాంచిన గజదొంగ బుందేల్‌తో కొంతకాలంపనిచేశాడు. ఆతరువాత అతడు తన స్వంత ముఠాను ఏర్పరచుకొన్నాడు. అతని స్వగ్రామం రామూదాయే. అతని తల్లి దండ్రులుకూడా అక్కడే వున్నారు.

వినోబా శిబిరం సమీపగ్రామంలో దొంగల దాడి

వినోబాభావే మకాం చేసిన ప్రాంతానికి అయిదుమైళ్ళ దూరంలోవున్న ఒక గ్రామంలో గత రాత్రి సాయుధులైన బందిపోటుదొంగలు దాడిచేశారు.

మధ్య ప్రదేశ్‌లోని దొంగలకు ఆల వాలమైన ప్రాంతంలో ఆచార్య వినోబా మే 18 వ తేదీన తన శాంతి యాత్రను ప్రారంభించిన తరువాత ఇలాంటి సమీపంలో బందిపోటు దొంగతనం జరగడం ఇది మూడోసారి. గత రాత్రి జరిగిన బందిపోటు దొంగతనం వివరాలు యింకా తెలియరాలేదు.

చైనాకు లీముఖం

ద్వైపాలని హిందూ మహాసభ అధ్యక్షుని కాంక్ష

షిమోగా (మైసూరు), మే 29

"సాంప్రదాయంగా వీర్ సవార్కర్ వంటి మహాపురుషులనుండి స్ఫూర్తిని పొందిన మేము చైనాకు భారీ చేయాలనీ, అలా జరగకపోతే భారతదేశం సాయుధ చర్యకు పూనుకుంటుందనీ చైనాకు శ్రీముఖం ఇవ్వాలి" అని హిందూ మహాసభ నాయకుడు శ్రీ వి. జి. దేశపాండే నేడిక్కడ చెప్పారు.

ఇక్కడ జరుగుతున్న హిందూ మహాసభ 45 వ వార్షికసమావేశాలలో అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీ దేశపాండే ఇలా అన్నారు:

"భారతి సరిహద్దుల్లోనుంచి చైనా బలగాలను వెళ్ళగించివేస్తే నేగాని భారత ప్రధానమంత్రి నెహ్రూ సమస్యకు శాంతియుత పద్ధతిని కనుగొనడు. ఈ పనిని పాండిచ్చేరికి అవసరమైతే ప్రస్తుతం భారత ప్రభుత్వం అనుసరిస్తున్న లెట్ అజ్ టాక్ నీతికి స్వస్తిచెప్పి, అమెరికావంటి తిరిగి తన్నలేనిస్థాయిలో రాజ్యాల సహాయాన్ని పొందాలి.

"భారతదేశ రక్షణ శాఖలోపల జరిగే అనేక కాన్స్పిరసీలన్నింటికంటే ఘోరమైనది. అంగ్లో-అమెరికన్ భారత రక్షణకు హిందువులందరు పూనుకోవాలనీ, అంగబలాన్ని మిలిటరీలో చేరాలనీ హిందూ మహాసభ కోరుతుంది.

"భారత రక్షణను బలపరచడం కోసం మేము కోట్లకొద్దీ రూపాయలు ఖర్చుచేయడంలో, అంగబలాన్ని సమకూర్చడంలో ముందుండి ప్రభుత్వానికి సహకరిస్తాము" అన్నారు.

"హిందూ సోషలిజం" హిందూ మహాసభ లక్ష్యమని శ్రీ వి. జి. దేశపాండే

షిమోగా, (మైసూరురాష్ట్రం) మే 29

భారతదేశంలో 'హిందూ సోషలిజాన్ని' స్థాపించాలని హిందూ మహాసభ కోరుతున్నదని సూచిస్తూ హిందూ మహాసభ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ వి.జి. దేశపాండే నేడిక్కడ అన్నారు.

తాను లక్ష్యంగా పెట్టుకొన్న వాటియందు ఏకగ్రత్తుడు అడాల్ఫ్ హిట్లర్ వంటి ఏకాధిపత్యాన్ని స్థాపించాలని తాను కోరుకోవడంలేదనీ, అయితే ఈ దేశంలో ఒక బలమైన విచారణ జరపటానికి ఇతరులతో కలిసి ప్రభుత్వం ఏర్పడాలనీ ఆయన అన్నారు.

ఇంగ్లీషులోవున్న ఉత్తర్వుకే ప్రామాణికత

హైదరాబాద్, మే 29

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే వుండాలని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసినప్పటికీ అవి ఇంగ్లీషు, తెలుగుభాషలు రెండిటిలోనూ లేఖలు, కాగితాలు ఉత్తర్వులు మొదలగునవని పరిపాలనాధికారులు ఇంగ్లీషులో వున్న ప్రతినే ప్రమాణంగా గుర్తిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

పరిశ్రమలకు మధ్యకాల వాయిదాల పైరుణాలు

పెట్టబ్యాంకులకు రిజర్వుబ్యాంకు సూచన

బొంబాయి, మే 30

భారతదేశంలోని పెట్టుబడి బ్యాంకులు మధ్యకాలం వాయిదాలపైన పరిశ్రమలకు అప్పు యివ్వగలవిషయమై భారత రిజర్వు బ్యాంకు సూచించింది. "రి-ఫైనాన్స్ కార్పొరేషన్" క్రింద చిన్న సాకర్యాల దృష్ట్యా బ్యాంకులు యిటువంటి అప్పులు మంజూరు చేయవచ్చునని రిజర్వుబ్యాంకు సూచన.

"భారతదేశంలో బ్యాంకు వ్యాపార పురోభివృద్ధి స్వభావం" అన్న అంశంపై రిజర్వుబ్యాంకు సాంవత్సరికి నివేదిక సమర్పిస్తూ యీవిషయం తెలియజేసింది. నివేదికలో ఇంకా ఈ విధంగా వుంది:

"భారతదేశం అనుసరిస్తున్న ప్రణాళికబద్ధ ఆర్థికవిధానం దృష్ట్యా బ్యాంకులు మరికొన్ని వ్యాపారమార్గాలను చేపట్టాలి.

పరిశ్రమలకు వాయిదాలపై చెల్లించే అప్పులవిషయంలో నిస్సంకోచంగా ఒక మూతన వ్యాపారమార్గం. ఈవ్యాపార మార్గాన్ని తోక్కడం వల్ల బ్యాంకు లకూ లాభం, దేశ ఆర్థిక పురోభివృద్ధికి క్షేమకరం.

బ్యాంకులనుండి అప్పులు తీసుకొనే పారిశ్రామిక సంస్థలు ఏయే కాలాల్లో ఏయే అవసరాలు తీర్చుకోవచ్చునో తెలుసుకుంటారు. ఒకరకమైన స్థిరభావం ఏర్పడుతుంది.

ద్రవ్య చలామణీ విధానంలో మార్పులు, చేర్పులు ఒడిదుడుకులు వీనిని బాధించవు. ఆర్థిక లావాదేవీలలో హఠాత్తు ఒక రకమైన క్రమ శిక్షణ ఏర్పడుతుంది.

బ్యాంకు కార్యాలయాల్లో కొన్నిరకాలపనిని సాధ్యమైనంతవరకు యాంత్రికరణ జేయడం కూడా ఆలోచనీయం. ఇతరదేశాల్లోని బ్యాంకుల్లో ఇది ఈ విధంగా యాంత్రీకరణ మొనర్చడం ద్వారా తక్కువ వ్యయంతో తక్కువ శ్రమతో ఎక్కువపని జరగడం, అందువలన వ్యాపారం అభివృద్ధి కనిపిస్తున్నది. వ్యాపారంలో ఎక్కువ అభివృద్ధి కనపడటం వలన బ్యాంకుల్లో పనిచేస్తున్నవారి జీతభత్యాలు తగినంత పెంచవలసిన అవసరం ఏర్పడుతుంది. ఈ విషయమై యీ నివేదిక యిలా చెప్పింది:

"ఉద్యోగి తన సర్వస్వం నిస్సంకోచంగా ఒక సంస్థకు అంకితం చేయడం వల్లనే ఆ సంస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ విషయం ఉద్యోగులకు తెలియజేయాలి. ఉద్యోగుల సంక్షేమానికి ఎంతో కృషి చేయాలి. ఉద్యోగులు సంస్థ అభివృద్ధ

చంద్రగిరి సమితిని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

పంచాయతీ సమితి తీర్మానం

తిరుపతి, మే 27

చిత్తూరుజిల్లా చంద్రగిరి సమితి ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ చంద్రగిరి పంచాయితీ సమితి తీర్మానించింది.

చంద్రగిరి పంచాయితీ సమితి సమావేశం 26 వ తేదీన ఉదయం తుమ్మల గుంట గ్రామమ్మునకు జరిగింది.

శ్రీ వాసుదేవరెడ్డి, శ్రీ గురవారెడ్డి, శ్రీ స్వామిరెడ్డిగార్లు కరువు సమస్యపై ప్రతిపాదించిన తీర్మానములను చర్చించారు. తర్వాత యిలా తీర్మానించారు:

"ఈ సమితి ప్రాంతములో బావులు ఎండిపోయి నీటిఎద్దడి ఎక్కువగానుంటున్నది. పశువులకు మేత కరువైనది. కూలీలకు పనిలేదు. ఇట్టి పరిస్థితులు అలుముకొంటున్న వి. కాబట్టి యీ సమితి ప్రాంతాన్ని కరువు ప్రాంతముగా ప్రభుత్వంవారు గుర్తించాలి. బావులు తవ్వుట, చెరువాభివృద్ధి అంగన్వాడి తెరచుట వగైరా కరువు పనులు కల్పించవలయును"

ప్రభుత్వ ప్యాసింజరు రాని గ్రామాల రైతులకు పరపతి, వగైరా సౌకర్యములు ప్రభుత్వంవారు కల్పించడంలేదు కాబట్టి ఆట్టి గ్రామాలను వెంటనే ప్రభుత్వం స్వాధీనము చేసుకొని ప్రభుత్వ సహాయాలను యివ్వవలయునని శ్రీ వాసుదేవరెడ్డిగారిచే ప్రతిపాదించబడిన తీర్మానం ఆమోదించబడింది. చంద్రగిరి సమితిమీదుగా ఒక విద్యుత్తివాసుల కేంద్రము వీర్పాటు చేయుటకుకూడా ఆమోదించారు.

ఇండ్లు వగైరాలు లేని వారికి యిండ్ల స్థలాలు, గ్రామాల ప్రక్కనవుంటున్న పోరంబోకు స్థలాలను మంజూరు చేయవలయునని తొండవాడ పంచాయితీ అధ్యక్షులు శ్రీ కేవలు రెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా ఆమోదించారు.

తర్వాత చంద్రగిరి, తిరుపతి స్టేషన్ల మధ్య దిపుపట్టువద్ద ఒక రైల్వేస్టేషనును నిర్మించమని కేంద్ర ప్రభుత్వంకారిని అర్థిస్తూ, సమితి ప్రత్యేకముగా నిగ్రామాలలో ప్రస్తారపరిస్థితి చాలా క్లిష్టముగా వున్నందున పాడుపు చుట్టూ మాన్ని కాత్కాలికముగా వాయిదా వేస్తూ, సమితికి సంక్రమించిన కమ్యూనిటి డెవలప్ మెంటు నిధి రూ 12 లక్షల నుంచి ఖర్చుపెట్టుకోవడానికి రూ. 6 లక్షలు పోగా మిగతా మొత్తమును యీ 4 నెలలో ఖర్చుచేయుటకు తీర్మానించారు.

వేతన పారితోషికముల హేతుబద్ధీకరణ పేరిట కేంద్రమంత్రుల సంఘం చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించడంతో ఆ సిఫారసులు అమలులోకి వచ్చాయి. ఈ సిఫారసుల ప్రకారం కేంద్ర మంత్రుల వేతనం నెలకు 3,500 రూపాయలకు పెరిగింది. ఇంతకు ముందు వారి వేతనం 2,000 రూపాయలు. అదనంగా వారికి 2,000 రూపాయల రోజువారీ భత్యం లభిస్తుంది. ఈ భత్యం ఇంతకు ముందు 500 రూపాయలు. ఈ సిఫారసులు 1988 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చాయి.

(ఫోటో: కేంద్ర మంత్రి వేతనాలు పెరిగాయి)

చౌకడిపోలు స్థాపించండి

ఆహార మంత్రికి తిరుపతి కౌన్సిల్ విజ్ఞాపన

తిరుపతి, మే 29

మొన్న సాయంత్రం తిరుపతి పుర పాలక సంఘమునూనాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారికి వినతి పత్రము పంపించారు. సమావేశానికి చైర్మన్ శ్రీ పి. మునిరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ఆహార పదార్థాల ధరలు దినదినము పెరిగిపోతున్నందున వీటిలో కొనలేక పోతున్నారు. కనుక త్వరలో చౌక ధరలడిపోలు స్థాపించాలని, చక్కెర కూడా సబ్సిడితో సప్లయి చేయించవలసిని, క్షీరం నలు మూల ల ప్రజలు ధూత్రదేయు స్థలము గనుక యీ పట్టణానికి యిట్టి సౌకర్యముల కొరకు తిరుపతి కంటే డా దేవుకువలసిందిగా కౌన్సిల్ వారు వినతిపత్రములో మంత్రిగారిని విన్నవించారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు సమాధానమిస్తూ మనకు కేంద్రప్రభుత్వం ఫిబ్రవరినుంచి పెయ్యిత్తున్నలు చక్కెర యిచ్చినను ఇంకా తెచ్చుటలో వచ్చునని, అందుకే ప్రజలకు అందటంలో కొద్దిగా ఆలస్యమవుతున్నదని అన్నారు.

చౌకడిపోల విషయములో అందరి కలెక్టర్లకు వ్రాశామని, పారిశ్రామిక ప్రదేశాలలో తక్కువ ధరలతో తీసి వారి సౌకర్యార్థం చౌకడిపోలు పెట్టాలని తమ విన్నవించుకొనుచున్నామని, ఆంధ్రలో కొన్ని పట్టణాలలోను, తెలంగాణాలో చాలా చోట్ల యీ అవసరమున్నట్లు కలెక్టర్లు రిపోర్టులు పంపుతున్నారని, కేంద్రప్రభుత్వం ప్రాకార్యోర్ మెంటు చేయవచ్చునని అన్నారు.

మంత్రి గౌరవార్థం పుర పాలక సంఘం వారు తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈసమావేశములో వివిధస్థానపు కౌన్సిలర్ శ్రీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ శ్రీ గోవిందరాజుల నాయుడు వద్దిరా ప్రముఖులు పొగడ్తలు

(వి. వి.)

అనంతపురం జిల్లా పోస్టల్ ఉద్యోగుల సభ

అనంతపురం, మే 28

అనంతపురం జిల్లా పోస్టు అండ్ టెలిగ్రాఫ్ ఉద్యోగస్తుల సంఘ సర్వ సభ్య సమావేశం ఈ నెల 22 వ తేదీన శ్రీ వై. సుబ్బిరి (అడ్వకేట్) గారి అధ్యక్షతన జరిగింది. పోస్టుమాస్టరు శ్రీ వి. రామారావుగారు ప్రారంభోపన్యాసం చేశారు. రెండవ వేతనసవరణ కమిషన్ సిఫార్సులపై నిర్ణయాలు వెంటనే ప్రకటించవలసిందని, పోస్టులఆఫీసు బిల్డింగులను మంచిస్థలములో కట్టించవలసిని, ఆఫీసులకు అవసరమైన పరికరాలు సప్లయి చేయవలసని తీర్మానించారు.

ఈ క్రిందివారిని కార్యవర్గముగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ వై. శేషగిరి, ఉపాధ్యక్షులు శ్రీ కె. గోవిందరాజులునాయుడు, శ్రీ వి. రామారావు, కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణమూర్తి, సహాయకార్యదర్శి శ్రీ కె. మానుయంతప్ప, కోశాధికారి శ్రీ వై. వెంకటేశం, మరొక 11 మంది సభ్యులు.

(వి. వి.)

సోంపేటతాలూకాలో అధికపన్నుల పట్టు నిరసన సభలు

సోంపేట, మే 26

సోంపేటతాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పారంపురం, పాత్రిపురం, ఎకువూరు, బొడ్డపాడు, బాహుబలి గ్రామాల్లో అధిక పన్నులకు నిరసనగా బహిరంగసభలు జరిగాయి. అన్ని బహిరంగసభలకు నేలాది స్త్రీ, పురుషులు విచ్చేశారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గానుగుల తిరుపతిదాసి, శ్రీ లోమాడ గణపతి, శ్రీ ధర్మపురి కృష్ణమూర్తి, మందసతాలూకా సమితి అధ్యక్షులు శ్రీ రుషికొండాలు గార్లు ప్రభుత్వ విధానాలను, ముఖ్యంగా రాబోయే బడ్జెట్‌లో పన్నులు, ఆర్థికపన్నులు, ప్రజాధనదుర్వినియోగం కాకుండా పెరిగిపోతున్న ధరలు, లంచగొండి విధానాలనుగూర్చి ప్రసంగించారు.

ఈ సందర్భంలో స్వతంత్రపార్టీగా యిటీవల రంగు మార్చిన రంగా, లచ్చన్నగార్లు ప్రజల్ని యేవిధంగా మోసగిస్తున్నారో, నీతి నిజాయితీ లేకుండా ఋణ ఋణాలకే మంత్రి పదవులలో కుంభకోణాలు ఎలాసాగిపోతున్నదీ, స్థానికంగా వసూలు చేయబడుతున్న వివిధరకాల పన్నులను గూర్చి చెప్పారు.

ఈ సభల సందర్భమున ఏలూరుదళం వారిచే అల్లూరి సీతారామరాజు, పల్నాటియుద్ధం బుర్రకథలు చెప్పబడ్డాయి.

ఈ సభలలో బుర్రకథ దళానికి, కమ్యూనిస్టుపార్టీకి కొందరు విరాళాలు అందజేశారు.

తెనాలిలో స్థానికసంస్థల ఆడిట్ ఆఫీస్

గుంటూరు, మే 28

తెనాలి, రేపల్లె తాలూకాలకు చెందిన మునిసిపాలిటీలు, పంచాయతీలు, దేవస్థానాలు మొదలైనవాటి యిక్కడ ఆడిట్ చేయించుటకు వెలగా కొత్తగా ఏర్పాటు అయిన నూతనంగా ఈ నెల 20 నుండి ప్రారంభించారు. ఆసిస్టెంటు ఎక్జామినర్ శ్రీ కె. నుండుర రామయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. ఎక్జామినర్ (కాకినాడ) ఫండ్ ఎకౌంట్సు) ప్రస్తుతం ఇన్ స్పెక్షన్ లో వున్నారు.

ఇక్కడ యీ ఆఫీసు ప్రారంభించుటతో ఎగారస్థానాలనుండి ప్రతి చిన్న పంచాయతీ ఆడిట్ కుగుంటూరు రావాల్సిన అవసరం తప్పింది. ఇన్ స్పెక్షన్ ప్రయాణ ధైర్యం కొంతవరకు సౌకర్యం కల్గించబడింది. (వి. వి)

ఇండ్ల స్థలాల పేనాల్టిపై అర్జీ

నూజివీడు, మే 28

నెల్లూరుజిల్లా నిమ్మకూరు జమీందారిణి ఆస్థిసంరక్షకురాలు శ్రీ సి. సి. సుబ్బమ్మ గారి నాయకత్వంక్రింద 26 మంది యిండ్లస్థలాలపై పేనాల్టీలను రద్దు చేయమని అర్జీని యిచ్చుకున్నారు.

9 వ వార్డు తూర్పు వీధిలో 50 ఏండ్ల క్రిందట ఇండ్లు తగులబడగా, ఇండ్లు తగులబడినవారికి 4 వ వార్డు పైపునున్న స్థలాలు మాపించి యిండ్లు కట్టుకోమని అప్పట్లోవున్న కౌన్సిల్ పంచాయితీబోర్డు ఉత్తర్వు చేసింది. ఆస్థలములో వున్నవారు క్రొత్తగా ఆక్రమించినట్లు పేనాల్టీల విధింపు నోటీసులు జారీ చేయడంతో రాయుబారం వెళ్ళి అర్జీలు యిచ్చుకోగా స్వయంగా పరిశీలించి న్యాయం కలుగజేస్తానని జమాబంది అధికారి వారితో అన్నారు. (వి. వి)

మహేంద్రతనయ ఏటికాల్వల మరమ్మత్తు

భీమవరం, మే 27

భీమవరపట్టణ స్వతంత్రపార్టీ కార్యకర్తలు, అభిమానులు, రైతుల విజ్ఞప్తి మేరకు మాజీ రాష్ట్రమంత్రి స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గొంతు లచ్చన్నగారి అధ్యక్షతను 18 వ తేదీన జరిగింది.

భీమవరం గ్రామం పల్లపు భూములకు ముఖ్య జలాధారమైన మహేంద్ర తనయా యేటికాల్వలను ప్రభుత్వము వారు మరమ్మత్తు చేయునంగుల ప్రేతు లకు కలుగు కష్టములను నివేదించి, తక్షణ చర్య లు తీసుకొనవలసిందిగా సభ్యులు కలెక్టరును కోరుటకు ఒకకమిటీని నియమించారు.

రాష్ట్రప్రభుత్వంవారిచే కొనితెచ్చిన "వాటర్ సోర్సెస్" (శాశ్వత జల ధారాల) క్రింద విధించిన ఆదాయపు పన్నులు నరసిపట్టుట కొరకు చర్యలు తీసుకొనుటకు వ్యతిరేకంగా మండి గుమాస్తాలను ట్రాన్స్ ఫర్ చేసినందుకు అసంతృప్తి వ్యక్తంచేస్తూ అన్యాయమైన ట్రాన్సఫర్లను రద్దుచేయించవలసినదిగా కోరారు.

(వి. వి.)

సభలు – సమావేశాలు

నర్సాపురం తాలూకా యాదవసంఘం మహాసభ జూన్ 3, 4, 5 తేదీలలో నరసాపురం గ్రామంలో జరుగుతుంది.

♦ ♦ ♦

ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి వైద్య సేవా కార్యవర్గ సమావేశం గుంటూరులో ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి వైద్య సేవా కార్యాలయంలో జూన్ 5, 7 తేదీలలో జరుగుతుంది.

ఉస్మానియా - పరీక్షా ఫలితాలు

బి. ఎ., బియస్సీ, బికాం, ప్రీ మెడికల్, ప్రీ ఇంజనీరింగ్, ప్రీ టెక్నాలజీ, ప్రీ ప్రొఫెషనల్ అగ్రికల్చరల్ బి.యస్సీ.బి.వి.ఎస్.సి,ఎ.హెచ్.లలో ఉత్తీర్ణులయ.

హైదరాబాద్, మే 29

ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు 1980 మార్చి ఏప్రిల్‌లో జరిపిన బి. ఏ. (రెండో సంవత్సరం డిగ్రీకోర్సు) పరీక్షలలో యీ దిగువ నెంబర్లు కారు ఉత్తీర్ణులైనారు.

ప్రథమ శ్రేణి (మెరిట్ ప్రకారం): 1167 హేమ్మాడ్ బాబు, 1284 సుంకప్ప.

ద్వితీయశ్రేణి: 465 648 77 708 17 21 49 806 43 908 22 1100 54 73 90 200 12 41 825 37 415 18 89 49 536 40 669 818.

తృతీయ శ్రేణి: 451 52 54 59 68 75 79 84 85 95 96 97 99 501 03 10 11 12 16 19 27 28 43 52 56 57 59 63 64 67 76 81 89 90 91 93 95 602 04 10 12 15 31 33 41 50 52 58 71 75 76 78 79 82 85 87 91 92 94 95 720 22 24 26 40 41 47 48 56 57 64 72 76 78 85 87 97 800 01 03 24 27 28 30 37 46 59 71 80 87 90 95 98 901 04 09 15 24 35 50 51 58.

